UNIT V

Lesson 25

ఎక్కువగా తినటం మంచిది కాదు

EATING TOO MUCH IS NOT GOOD

శర్మ	:	ఏం ప్రసాద్! కళ్ళజోడు ఎన్ని రోజుల నించి పెట్టుకుంటున్నావు? నువ్వు కళ్ళజోడు పెట్టుకోటం ఇప్పుడే చూస్తున్నాను.	Hello! Prasad! How long have been wearing glasses? I see you wearing for the first time just now.
ప్రసాద్	:	నాలుగు రోజుల నించే పెట్టుకుం-టున్నాను. మీ పేటలో ఇళ్ళు ఖాళీగా ఉన్నాయా?	I started wearing glasses for the last four days only. Do you have any houses vacant in your area?
శర్మ	:	ఎందుకు?	Why?
ప్రసాద్	:	నాకు కావాలి.	I want one.

శర్మ :	ఏం? మీ ఇల్లు బాగానే ఉందిగా?	Why? Your house is all right. Isn't it?
ప్రసాద్ :	ఇల్లు బాగానే ఉంది; కాని ఉండడం చాలా కష్టంగా ఉంది.	The house is good. But it is getting difficult to stay in that house.
శర్మ :	ఏం? ఇంటతను మంచివాడు కాదా?	Why? Is not your landlord a good person.
ప్రసాద్ :	ఇంటతను మంచివాడే! కాని ఇల్లంతా చీకటి. ఎప్పుడూ లైటు ఉండాలి. అంతే కాదు. ఆఫీసుకు చాలా దూరం గూడా! రావడం పోవడం ఎంతో కష్టం.	The landlord is a good person. But the house is entirely dark. The lights should be on all the time. That is not all. It is also far off from the office. It is difficult to go and come back.
శర్మ :	మీ పేటలో ఇళ్ళ కంటె మా పేటలో ఇళ్ళ అద్దెలు ఎక్కువ.	The house rents are higher in our area than in your area.
ప్రసాద్ :	అయితే ఏం? మా పేటలో ఇళ్ళ కంటె మీ పేటలో ఇళ్ళు బాగున్నాయి. పెద్దవి గూడా! మీ ఇంటతను మంచివాడేనా?	So what? The houses in your locality are more convenient than in our locality. They are big too. Is your landlord a good man?
శర్మ :	ఆ! మా పేటలో అందరూ మంచి–వాళ్ళే. చెడ్డవాళ్ళే లేరు. మా ఇంటి పక్కన ఒక ఇల్లు ఉంది; రా!	Yeah! All people in our locality are good. No bad people here. There is one house vacant beside my house. Come with me.
ప్రసాద్ :	ఇప్పుడు టైం చాలదు. బస్సు కూడా ఉందో లేదో!	Now the time is not sufficient. It is not known whether bus is available or not.
శర్మ :	రేపు సెలవే కదా! రేపు ఉదయం రా!	Tomorrow is holiday. Isn't it? Come tomorrow morning.
ప్రసాద్ :	అలాగే!	Okay.
	***	***

శర్మ	:	రా ప్రసాద్! మా పక్క ఇల్లు ఖాళీగానే ఉంది. కాని వంటయిల్లు చిన్నది.	Come on, Prasad. Our neighbouring house is vacant. But the kitchen is small.
ప్రసాద్	:	పద. చూపించు.	Come on; show it.
శర్మ	:	రా! ఇదే ఇల్లు. ఈ పాప ఇంటి–వాళ్ళ అమ్మాయి. పాపా! అక్కయ్య ఏం చేస్తోందమ్మా?	Come. This is the house. This *Papa* is the daughter of the landlord. *Papa!* What is your sister doing?
పాప	:	పెద్దక్కయ్య వంటయింట్లో ఉన్నదండీ. వంటచేస్తోంది. చిన్నక్కయ్య పక్కవాళ్ళ అమ్మాయితో ఆడుతోంది. దానికి ఎప్పుడూ ఆటలేనండీ!	My elder sister is in the kitchen, sir! She is cooking. The younger sister is playing with a girl from next door. All the time she indulges in games.
శర్మ	:	నువ్వు కూడా ఆడు.	You too play!
పాప	:	ఉదయం ఆడటం మంచిది కాదండీ!	Playing in the mornings is not good, sir!
శర్మ	:	అలాగా! నువ్వు చాలా మంచిదానివి. ఈ చాక్లెట్లు తీసుకో!	I see! You are a good girl. Take these chocolates.
పాప	:	ఒకటి చాలండీ! ఎక్కువగా తినటం మంచిది కాదు.	One is enough, sir! Eating too much is not good.
ప్రసాద్	:	పాపా! ఇప్పుడు నువ్వేం చదువుతున్నావు?	*Papa!* What are you studying presently.
పాప	:	ఇప్పుడు నేను చదవటంలేదండీ! పుస్తకానికి అట్ట వేస్తున్నాను.	I am not studying anything now, sir! I am putting on a wrapper to this book.
ప్రసాద్	:	అది కాదమ్మా! నువ్వు ఇప్పుడు ఎన్నో తరగతి చదువుతున్నావు అంటున్నాను.	No, not that my dear! I am saying what class are you in now.

పాప	: రెండో తరగతి చదువుతున్నానండీ!	I am in second standard, sir!
ప్రసాద్	: అలాగా! ఇప్పుడు మీ బళ్ళో ఏం పాఠం చెప్తున్నారు?	I see! What lesson are they teaching now in your school?
పాప	: ఇప్పుడు పాఠాలు చెప్పటం లేదండీ! కథలు, పాటలు చెబుతున్నారు. బొమ్మలు వెయ్యటం కూడా నేర్పు-తున్నారు.	Now they are not teaching any lessons, sir. They are telling stories, and teaching songs. They are also teaching drawing pictures.
పసాద్	: ఏది, ఒక పాట పాడు.	Then, sing a song.
పాప	: పాడుతున్నాను; వినండి.	I am singing. Please listen, sir.

DRILLS

a. Repetition drill

గీతా! నువ్వు ఆ కుర్చీలో కూర్చోటం
ఎంతో కష్టం.
సరళా! నువ్వు మల్లెపూలు పెట్టుకోట
ఇప్పుడే చూస్తున్నాను.
రవీ! పగలు నిద్రపోవటం మంచిది కాదు
గోపీ! రేపు అటు పోవటం చాలా కష్టం.

నేను ఆడుతున్నాను.
నువ్వు ఆడటంలేదు.

అతను రాస్తున్నాడు.
ఇతను రాయటంలేదు.

అందరూ మంచివాళ్లే.
ఎప్పుడూ తినటం మంచిది కాదు.

గది అంతా చీకటి.
ఇల్లంతా బాగున్నది.

శర్మ కంటె రవి మంచివాడు.
సుబ్బారావు కంటె శర్మ పెద్దవాడు.
నీ కంటె నేను చిన్నవాణ్ణి.

గిరిజా! మీ ఇంటికి రావటం నాకు
ఎంతో ఇష్టం.
శర్మా! ఎక్కువగా తినటం మంచిది కాదు.
చీకట్లో వెళ్ళటం మంచిది కాదు.
నీ పుస్తకం అతనికి చూపించటం
మంచిది కాదు. నాకు చూపించు.
బొమ్మలు వెయ్యటం నేర్పుతున్నారు.

ఆమె తింటున్నది.
ఈమె తినడంలేదు.

పాటలు చెప్తున్నారు.
పాఠాలు చెప్పటం లేదు.

నా పుస్తకం కంటె నీపుస్తకం ఖరీదు ఎక్కువ.

మా ఇంటి కంటె మీ ఇల్లు పెద్దది.

శర్మ అక్కడ ఉన్నాడో లేడో!
ఇప్పుడు బస్సు ఉందో లేదో!
నా సంచీలో డబ్బులు ఉన్నాయో లేవో!
ఇప్పుడు మా నాన్నగారు ఇంట్లో ఉన్నారో లేరో!

b. Build-up drill

ఉండాలి.
లైటు ఉండాలి.
ఎప్పుడూ లైటు ఉండాలి.
గదిలో ఎప్పుడూ లైటు ఉండాలి.
మా గదిలో ఎప్పుడూ లైటు ఉండాలి.

అంటున్నాను.
చేస్తున్నావంటున్నాను.
ఏం చేస్తున్నావంటున్నాను.
ఇప్పుడేం చేస్తున్నావంటున్నాను.
నువ్విప్పుడేం చేస్తున్నావంటున్నాను.

కష్టం.
ఎంతో కష్టం.
పోవటం ఎంతో కష్టం.
రావటం పోవటం ఎంతో కష్టం.
ఆఫీసుకు రావటం పోవటం ఎంతో కష్టం.
ఇంటినించి ఆఫీసుకు రావటం పోవటం ఎంతో కష్టం.

ఆటలే!
ఎప్పుడూ ఆటలే!
రవికి ఎప్పుడూ ఆటలే!

c. Substitution drill.

Model (i)

ఈ గదిలో తినటం మంచిది కాదు.
ఉండు
ఈ గదిలో ఉండటం మంచిది కాదు.
నిద్రపో
కూర్చో
నిల్చో
చదువు

Model (ii)

రవి ఆ గదిలో ఉన్నాడో లేడో!
సీత
సీత ఆ గదిలో ఉన్నదో లేదో!
శర్మగారు
నా కుక్క
రవి పుస్తకాలు
మీరు

Model (iii)

రవి పాడటం లేదు.
సీత
సీత పాడటం లేదు.
నేను
నువ్వు
మేం
మనం
మీరు
వాడు
ఆయన

Model (iv)

రవికి ఎప్పుడూ ఆటలే!
పాటలు
రవికి ఎప్పుడూ పాటలే!
పుస్తకాలు
నాటకాలు
చపాతీలు
సినిమాలు
కథలు
చదువు

Model (v)

నేను అడగడం లేదు.
తిను
నేను తినడం లేదు.
చదువు
కొయ్యి
తీసుకో
చూడు
రాయి
రా
పో

Model (vi)

పుస్తకంలో ఏముంది?
కొట్టు
కొట్లో ఏముంది?
గుడి
బడి
ఊరు
కన్ను
ఇల్లు
చెయ్యి

d. Interlocked substitution drill.

Model

శర్మ కంటె రవి చిన్నవాడు.
సీత
శర్మ కంటె సీత చిన్నది.
నేను
నా కంటె సీత చిన్నది.
పెద్ద
నా కంటె సీత పెద్దది.

నా కంటె సీత పెద్దది.
రవి ....
.... సురేశ్ ....
అతను ....
.... సరళ ....
.... చిన్న
.... మంచి

e. Response drill

Model (i)

లైటు ఎప్పుడు ఉండాలి?
లైటు ఎప్పుడూ ఉండాలి.

1. శర్మకు కాఫీ ఎప్పుడు కావాలి?
2. శారదకు డబ్బులు ఎప్పుడు కావాలి?
3. ఎప్పుడు తినటం మంచిది కాదు?
4. రవికి ఎప్పుడు కథలు కావాలి?

Model (ii) రవీ! ఇప్పుడు నువ్వు స్కూలుకు వెళ్తున్నావా?
ఇప్పుడు స్కూలుకు వెళ్ళటం చాలా కష్టం.

1. సుగుణా! ఇప్పుడు నువ్వు పూలు కోస్తున్నావా?
2. శారదా! ఇప్పుడు కలం కొంటున్నావా?
3. విమలా! ఇప్పుడు మా ఇంటికి పోతున్నావా?
4. సుశీలా! కళ్ళజోడు పెట్టుకుంటున్నావా?
5. రమా! ఆ కుర్చీలో కూర్చుంటున్నావా?
6. ఉమా! రమను తీసుకొస్తున్నావా?

Model (iii) అట్ట దేనికి వేస్తున్నావు? (పుస్తకం)
అట్ట పుస్తకానికి వేస్తున్నాను.

1. రవి ఎక్కడికి వెళ్తున్నాడు? (నాటకం)
2. గిరి ఎక్కడికి వెళ్తున్నాడు? (శివాలయం)
3. రమ ఎందుకు మందు తీసుకుంటోంది? (జ్వరం)
4. నువ్వు ఎందుకు మందు తీసుకుంటున్నావు? (ఆరోగ్యం)

Model (iv) మీ తమ్ముడు ఆరో తరగతి చదువుతున్నాడా? (మూడు)
ఆరో తరగతి చదవటంలేదండీ! మూడో తరగతి చదువుతున్నాడు.

1. సరళా! నువ్వు రెండో తరగతి చదువుతున్నావా? (ఒకటి)
2. సుశీలా! నువ్వు ఎనిమిదో తరగతి చదువుతున్నావా? (ఏడు)
3. శర్మా! నువ్వు పదో తరగతి చదువుతున్నావా? (తొమ్మిది)

Model (v) రవీ! నువ్వు అన్నం తింటున్నావా?
లేదండీ! నేను అన్నం తినటంలేదు.

1. గోపీ! రతిరామ్ నీ గదిలో ఉంటున్నాడా?
2. శేషూ! ఇప్పుడు నువ్వు నాటకానికి పోతున్నావా?
3. శర్మా! పిల్లి చెట్టు ఎక్కుతున్నదా?
4. కమలా! లక్ష్మి నీ చెయ్యి పట్టుకుంటున్నదా?
5. విమలా! సరోజా సుగుణా నాటకానికి వస్తున్నారా?

f. Transformation drill.

Model

అతను పాటలు పాడటంలేదు.
అతను పాటలు పాడుతున్నాడు.

1. శర్మ ఇంటికి వెళ్ళటంలేదు.
2. మాష్టరుగారు పాఠం చెప్పటంలేదు.
3. సుశీల అన్నం తినటంలేదు.
4. నేను నీకు నా పేరు చెప్పటంలేదు.

EXERCISES

a. Answer the following questions based on the text of the lesson.

1. ప్రసాద్ కళ్ళజోడు ఎన్ని రోజుల నించి పెట్టుకుంటున్నాడు?
2. ప్రసాద్‌కు ఆ ఇంట్లో ఉండటం ఎందుకు కష్టంగా ఉంది?
3. పాప పెద్దక్కయ్య ఏం చేస్తున్నది?
4. పాప ఇప్పుడు ఏం చేస్తున్నది?
5. ఇప్పుడు బళ్ళో ఏం చేస్తున్నారు? పాఠాలు చెప్తున్నారా?

b. Make at least 8 sentences using కంటె bringing out comparison among గిరి, రవి, రమ and లత.

గిరికి మూడేళ్ళు.
రవికి రెండేళ్ళు.
రమకు తొమ్మిదేళ్ళు.
లతకు పదకొండేళ్ళు.

Model
గిరి కంటె రవి చిన్నవాడు.
లత కంటె రమ చిన్నది.

c. Fill up the blanks with the gerund forms of the verbs given in parentheses.

Model రవికి పుస్తకం .... (ఇవ్వు) మంచిది కాదు.
రవికి పుస్తకం ఇవ్వటం మంచిది కాదు.

1. ఈ పని .... (చెయ్యి) ఎంతో కష్టం.
2. పగలు ...... (నిద్రపో) మంచిది కాదు.
3. బస్సులో ...... (చదువు) ఎంతో కష్టం.
4. చీకటిలో ఆ దోవలో .... (పో) చాలా కష్టం.
5. ఆ కళ్ళజోడు ...... (పెట్టుకో) మంచిది.
6. అక్కడ ...... (కూర్చో) చాలా కష్టం.
7. ఎండలో మీ ఇంటికి .... (రా) చాలా కష్టం.

d. Answer the following questions as shown in the model..

Model (i)

నిన్న రవి ఇంట్లో ఉన్నాడా?
నిన్న రవి ఇంట్లో ఉన్నాడో లేడో!

1. అక్కడ నా పుస్తకం ఉన్నదా?
2. రమా లతా ఇంట్లో ఉన్నారా?
3. అతని జేబులో డబ్బులు ఉన్నాయా?

Model (ii)

హరికి ఎప్పుడు టీ కావాలి?
హరికి ఎప్పుడూ టీ కావాలి.

1. ఎప్పుడు చెట్టెక్కటం మంచిది కాదు?
2. నీకు ఎప్పుడు మంచినీళ్ళు కావాలి?
3. సుశీలకు ఎప్పుడు పుస్తకాలు కావాలి?

e. Change the following sentences into present negative.

1. రవి అన్నం తింటున్నాడు.
2. సరళ తలుపు వేస్తోంది.
3. మోహన్ బడికి పోతున్నాడు.
4. కమలా ఉమా ఇంటికి వెళ్తున్నారు.
5. పాప కింద కూర్చుంటోంది.
6. హరి వంట చేస్తున్నాడు.

f. Answer the following questions using the cue words given in the parentheses.

అ
1. రవి ఎక్కడికి వెళ్తున్నాడు? (నాటకం)
2. మీరు ఎందుకు మందు తీసుకుంటున్నారు. (జ్వరం)
3. ఈ ఊళ్ళో ఉండటం ఎవరికి కష్టంగా ఉంది? (జనం)
4. గోపి ఎందుకు వస్తున్నాడు? (అన్నం)

ఆ
1. సుశీల ఏం చేస్తోంది? (కలం–కొను)
2. శర్మ ఏం చేస్తున్నాడు? (కథ–చెప్పు)
3. మోహన్ ఏం చేస్తున్నాడు? (పాఠం–విను)
4. మనం ఏం చేస్తున్నాం? (వంట–చెయ్యి)

VOCABULARY

కష్టం difficulty
అంతా all over; every where
చీకటి darkness
వెలుతురు light (n)
అంతే కాదు not only that
ఆఫీసు office
ఎంతో so much; a lot
–కంటె than (comparative marker [See 25.5.])

చెడ్డ	bad	ఆడు	to play (v.)
చూపించు	to show (v.t.)	అట్ట	a wrapper; cover page of a book; a card board
ఎప్పుడూ	always		
ఆటో	auto-rikshaw	బొమ్మలు వెయ్యి	to draw pictures (v.)
పెద్ద	elder (adj.)		
వంటయిల్లు	kitchen	నేర్పు	teach (a skill) (v.)
వంట	cooking (n)	పాడు	to sing
చిన్న	younger (adj.)		

GRAMMAR NOTES

25.1. In this lesson the gerund form of the verb is introduced. Gerund is a type of verbal noun denoting the abstractness of the action denoted by the verb. –అటం/–వటం *-aṭaM/-vaṭaM.* is added to the verbal base to form the gerund.

తినటం *tinaṭaM* 'eating' రావటం *rāvaṭaM* 'coming'

25.1.1. –వటం *-vaṭaM* is added to the monosyllabic bases such as రా *rā* 'to come', పో *pō* 'to go', etc. The compound bases (formed by adding రా *rā* and పో *pō* to a base) such as తీసుకురా *tīsukurā* 'to bring' తీసుకుపో *tīsukupō* 'to take away', పారిపో *pāripō* 'to run away', నిద్రపో *nidrapō* 'to sleep', etc. also behave like రా *rā* and పో *pō.* Hence they also take –వటం *-vaṭaM* to become gerunds.

రావటం *rāvaṭaM* 'coming'	తీసుకురావటం	*tīsukurāvaṭaM*	'bringing'
పోవటం *pōvaṭaM* 'going'	తీసుకుపోవటం	*tīsukupōvaṭaM*	'taking away'
	నిద్రపోవటం	*nidrapōvaṭaM*	'sleeping'
	పారిపోవటం	*pāripōvaṭaM*	'running away'

25.1.2. –అటం *-aṭaM* is added to the other bases.

తిను + అటం = తినటం *tinu + aṭaM = tinaṭaM* 'eating' (2.12.2.)
పొయ్యి + అటం = పొయ్యటం *poyyi + aṭaM = poyyaṭaM* 'pouring'
రాయి + అటం = రాయటం *rāyi + aṭaM = rāyaṭaM* 'writing'
కొట్టు + అటం = కొట్టటం *koṭṭu + aṭaM = koṭṭaṭaM* 'beating/hitting'
చదువు + అటం = చదవటం *cadavaṭaM* 'reading' (2.12.2.; 15.5.1.)

మాట్లాడు + అటం = మాట్లాడటం *māṭlāḍu + aṭaM = māṭlāḍaṭaM* 'talking'
తీసుకో + అటం = తీసుకోటం *tīsukō + aṭaM = tīsukōṭaM* 'taking' (3.13.1.)
నిల్చో + అటం = నిల్చోటం *nilcō + aṭaM = nilcōṭaM* 'standing'

25.2. The gerund suffix –అటం/–వటం *-aṭaM/-vaṭaM* has a variant –అడం/–వడం *-aḍaM/-vaḍaM.* Hence we can have the –అటం/–వటం *-aṭaM/-vaṭaM* forms and –అడం/–వడం *-aḍaM/-vaḍaM* forms for all the verbs without any change in the meaning.

తినటం/తినడం *tinaṭaM/tinaḍaM* 'eating'
రావటం/రావడం *rāvaṭaM/rāvaḍaM* 'coming'
కూర్చోటం/కూర్చోడం *kūrcōṭaM/kūrcōḍaM* 'sitting'
ఆడటం/ఆడడం *āḍaṭaM/āḍaḍaM* 'playing'

25.3. The present negative forms of the verb are also introduced in this lesson. The negative verb లేదు *lēdu* is added to the gerund form (25.1.; 25.2.) of the verb to form the present negative.

తినటం లేదు *tinaṭaM lēdu* 'is/are not eating'
రావటం లేదు *rāvaṭaM lēdu* 'is/are not coming'
మాట్లాడటం లేదు *māṭlāḍaṭaM lēdu* 'is/are not talking'
పోవడం లేదు *pōvaḍaM lēdu* 'is/are not going'

25.3.1. The present negative froms do not maintain any agreement with the person-gender-number of the subject noun. Hence no personal suffixes are used in the formation of the present negative forms.

నేను వెళ్తున్నాను. *nēnu veḷtunnānu.* 'I am going.'	నేను వెళ్ళటంలేదు. *nēnu veḷḷaṭaMlēdu.* 'I am not going.'
మేం/మనం వెళ్తున్నాం. *mēM/manaM veḷtunnāM.* 'We are going.'	మేం/మనం వెళ్ళటంలేదు. *mēM/manaM veḷḷaṭaMlēdu.* 'We are not going.'
నువ్వు వెళ్తున్నావు. *nuvvu veḷtunnāvu.* 'You (non-hon. sg.) are going.'	నువ్వు వెళ్ళటంలేదు. *nuvvu veḷḷaṭaMlēdu.* 'You (non-hon. sg.) are not going.'

మీరు వెళ్తున్నారు.	మీరు వెళ్ళటంలేదు.
mīru veḷtunnāru.	*mīru veḷḷaṭaMlēdu.*
'You (hon. sg. & pl.) are going.'	'You (hon. sg. & pl.) are not going.'
వాడు/అతను వెళ్తున్నాడు.	వాడు/అతను వెళ్ళటంలేదు.
vāḍu/atanu veḷtunnāḍu.	*vāḍu/atanu veḷḷaṭaMlēdu.*
'He (inf. & eql.) is going.'	'He (inf. & eql.) is not going.'
ఆయన వెళ్తున్నారు.	ఆయన వెళ్ళటంలేదు.
āyana veḷtunnāru.	*āyana veḷḷaṭaMlēdu.*
'He (hon.) is going.'	'He (hon.) is not going.'
అది/ఆమె వెళ్తోంది.	అది/ఆమె వెళ్ళటంలేదు.
adi/āme veḷtōMdi.	*adi/āme veḷḷaṭaMlēdu.*
'She (inf. & eql.) is going.'	'She (inf. & eql.) is not going.'
ఆమె/ఆవిడ వెళ్తున్నారు.	ఆమె/ఆవిడ వెళ్ళటంలేదు.
āme/āviḍa veḷtunnāru.	*āme/āviḍa veḷḷaṭaMlēdu.*
'She (hon.) is going.'	'She (hon.) is not going.'
వారు వెళ్తున్నారు.	వారు వెళ్ళటంలేదు.
vāru veḷtunnāru.	*vāru veḷḷaṭaMlēdu.*
'He/She (formal) is going.'	'He/She (formal) is not going.'
వాళ్ళు వెళ్తున్నారు.	వాళ్ళు వెళ్ళటంలేదు.
vāḷḷu veḷtunnāru.	*vāḷḷu veḷḷaṭaMlēdu.*
'They (hum.) are going.'	'They (hum.) are not going.'
అది వెళ్తోంది.	అది వెళ్ళటంలేదు.
adi veḷtōMdi.	*adi veḷḷataMlēdu.*
'It is going.'	'It is not going.'
అవి వెళ్తున్నాయి.	అవి వెళ్ళటంలేదు.
avi veḷtunnāyi.	*avi veḷḷaṭaMlēdu.*
'They (neut.) are going.'	'They (neut.) are not going.'

25.4. The verbal base చెప్పు *ceppu* 'to say; to tell; to inform; to narrate; to teach' becomes చెప్ *cep* or చెబు *cebu* when followed by a suffix beginning with త్ *t*.

చెప్పు + తున్నా-డు = చెప్-తున్నాడు/చెబు-తున్నాడు
= చెప్తున్నాడు/చెబుతున్నాడు 'He is saying.'
ceppu + tunnāḍu = cep-tunnāḍu/cebutunnāḍu

Remember that the base వెళ్ళు *veḷḷu* 'to go' also reduces its final consonant cluster to a single consonant when followed by a suffix beginning with త్ *t* (21.4.).

వెళ్ళు+తున్నా-డు = వెళ్-తున్నా-డు = వెళ్తున్నాడు 'He is going.'
veḷḷu + tunnāḍu = veḷ-tunnāḍu

25.5. Comparative marker -కంటె *-kaMṭe* 'than' is also introduced in this lesson. This is used to compare two or more objects. -కంటె *-kaMṭe* is added to the oblique base (8.9.; 8.9.1.) of a noun.

మా ఇంటి కంటె మీ ఇల్లు పెద్దది. 'Yours house is bigger than our house.'
mā iMṭi kaMṭe mī illu peddadi.
రవి కంటె గోపి చిన్నవాడు. 'Gopi is younger than Ravi.'
ravi kaMṭe gōpi cinnavāḍu.

25.6. Notice the use of the dubitative marker -ఓ *-ō* (15.1.1.) in sentences like the following.

ఇప్పుడు బస్సు ఉందో లేదో! 'Whether or not there is a bus now.'
ippuḍu bassu uMdō lēdō!
అతను సుబ్బారావో కాదో! 'Whether or not he is Subbarao!'
atanu subbārāvō kādō!

Here it expresses uncertainty.

25.7. The అం *aM* ending nouns change their final అం *aM* to ఆని *āni* when followed by the accusative or dative case suffix.

కలం + acc. = కలాని + acc.ని (20.2.) = కలాని-ని = కలాన్ని (25.9.) 'pen (acc.)'
kalaM + acc. = *kalāni* + acc. *ni* (20.2.) = *kalānni* (25.9.)
పుస్తకం + dat. = పుస్తకాని + dat.కి (13.1.) = పుస్తకానికి 'to the book'
pustakaM + dat. = *pustakāni* + dat. *ki* (13.1.) = *pustakāniki*

Recall that the 'accusative case suffix is –ని *-ni* and the dative case suffix is –కి *-ki* when the base ends in –ఇ *i* or –ఈ *ī* (20.2.; 13.1.).

25.8. Notice the various semantic shades of the verbal base వెయ్యి *veyyi.*

అట్ట వెయ్యి	*aṭṭa veyyi*	'to put a wrapper (on a book)'
బొమ్మలు వెయ్యి	*bommalu veyyi*	'to draw a picture'
తలుపు వెయ్యి	*talupu veyyi*	'to shut a door' (8.3.1.)
లైటు వెయ్యి	*laiṭu veyyi*	'to turn on a light' etc.

25.9. Notice the following *sandhi* process.

దాని + ని = దాన్ని (accusative form of అది *adi* [3.5.])
dāni + ni = dānni
పుస్తకాని + ని = పుస్తకాన్ని (accusative form of పుస్తకం *pustakaM* [25.7.])
pustakāni + ni = pustakānni